# కాలక్షేపం

## 1

చైత్ర శుద్ధపాడ్యమి. సంజవేళ. నాగమల్లిలో రామకోవెలవద్ద గుమిగూడారు పెద్దలు. సంవత్సరాదికి పంచాంగశ్రవణం కానిస్తున్నాడు పురోహితుడు. కున్నలు చూపించుకుంటున్నారు రైతులు. నూతన సంవత్సరఫలాన్ని గూర్చి సంచలనం సాగుతూనే వుంది. పశుపాలకుడు కృష్ణమూర్తి. పంచం ఆర్నెల్ల దాకా సుబ్రబాపనయ్య చేతిలో వుంటుందట. సంక్రాంతి పురుషుడు నువ్వులు బొట్టెట్టుకున్నాట్ట.

బీళ్ళకు వెళ్ళిన దూడలు మళ్ళి ముఖం పట్టాయి. వీధులన్నీ దుమ్మూ, ధూళీతో ఉక్కా జల్లుకుంటున్నాయి.

దూరాన్నుంచి నర్సయ్య రావడం కనిపెట్టారు కాపులు. "రావోయ్. రా - ఇంత సేపూ యెక్కడున్నావ్? సంవత్సరాది నాడూ నీకు పనేనే? ఇవాళ పనిచేస్తూంటే ఈ యేడల్లా యిలా పని వుంటూనే వుంటుంది" నవ్వుతూ వ్యాఖ్యానిస్తున్నారు.

బంగారిగాడు కుట్టిన కొత్త కిర్రుచెప్పుల జోడు రామకోవెల పిట్టఅరుగు వారన విడచాడు నర్సయ్య. నవ్వుతూ సగం కాల్చిన చుట్టను స్తంభానికి జేర్చి వోర మూలనుంచాడు. కొత్తమల్లు కమీజుతో పూర్తిగా కప్పబడ్డ చేతులు రెండూ పైకెత్తి "దణ్ణాలండి" అన్నాడు శాస్త్రులుగారిని తిలకిస్తూ. "ఏమండో పంతులుగారూ! మా నర్సయ్యకు బాగా చూడాలండి కున్నలెన్నో - పాడిపంటలూ." అంటూ ఎగతాళి ప్రారంభించారు సన్నకారు రైతు యువకులు.

"ఏం ఏళాకోళాలోయ్? ఈ రోజుల్లో పతి కుర్రోడికీ ఎగతాళే - బయల్దేరా రెలాగైతే నోటిమీది లకలు" మాట్లాడితే చాటువు లేనిదే సాగదు నర్సయ్య నోటికి. పురోహితుడివైపు జరిగాడు. బొడ్డున ముడిచిన రాగికాణి విప్పుతున్నాడు.

"నర్సయ్యా! కొత్త చుట్ట చేతులు కడుక్కొద్దూ. కానీ తర్వాత విప్పుదువులే" అన్నవెంటనే "చిత్తం - చిత్తం" అంటూ వలభయ్యోపడిలో వున్నా కుర్రవాడివలె చెంగున కోవెల అరుగు దూకి యెదుటనే వున్న కోమటి వీరిశెట్టి యింట్లో కొంచెం నీళ్ళిప్పించమని చేతులూ కాళ్ళూ కడుక్కొని త్రుటిలో శాస్త్రిగారి సమక్షంలో కూర్చున్నాడు. పురోహితుడు యెగాదిగా నాలుగుసార్లు పరకాయించాడు పంచాగాన్ని. ఏం చెబుతాడో విందామని ఉబలాటంతో ఎదురుచూస్తున్నారు గ్రామీణులంతా.

"ఓహో - దివ్యంగా వుంది నర్సయ్యగారికీ యేడు. ఆదాయం ఆరు పంతులు, ఖర్చు రెండు పాళ్ళు: ఇహ నేం - బుట్టలతో వెళ్ళిన విత్తనాలు బళ్ళతో వస్తాయి. ఎర్ర ధాన్యాలు, చమురుగింజలు లాభిస్తాయి" అంటూ చెయ్యి లీలగా యెగరేస్తూ భలోక్తిగా వ్యాఖ్యానిస్తున్నారు శాస్త్రిగారు. పకపకలూ వికవికలూ ఎక్కువౌతున్నాయి రైతుల మధ్య. "మీ దయవల్ల జరగాలి. అనుకోవాలి" అన్నాడు ముసిముసినవ్వులు నవ్వుతూ నర్సయ్య.

కాస్సేపటికి ప్రొద్దు గ్రుంకింది. శాస్త్రిగారు డబ్బులు లెఖ్ఖచూసుకుని యెడకాలదాకా అంగవస్త్రాన్ని ముడేసుకుని శివాలయానికి వెళ్ళి శ్రీచంద్రశేఖరస్వామివారి దర్శనం చేసుకుని యింటికి చేరుకున్నాడు. ఉగాదినాటి పెద్ద సంభావనలు రెండే. వొకటి వీరయ్య శ్రేష్ఠిగారిది. పెద్దరూపాయి. యీయన్నే వూర్లో అంతా వీరిశెట్టి అంటారు. 'యీరిశెట్టిగోరు' అంటారు అలగాజనం. రెండోది పెద్దకాపుగారిది. వారి కుటుంబం నలుగు రన్నదమ్ముల మింజుమల యెనిమిదణాలు. అంటే అర్ధరూపాయబిళ్ళ. తతిమావన్నీ రాగిడబ్బులే. ముప్పాతిక మువ్వీసం చిల్లుకానులు.

పంతులు చెప్పిన ఫలితం తలచుకుంటూ యిల్లుచేరుకున్నాడు నర్సయ్య. ఊళ్ళో పేరుమోసిన కుటుంబాలలో వాళ్ళదివొకటి. తండ్రిబాగా వున్నప్పుడు వందెకరాలదాకా వ్యవసాయం చేసేవాడు. మహోద్వ జాయమానంగావుండేది కమతం. మూడు పుంజీల అరకలు రేవడిపాలం దున్నుతుంటే చిన్నతనంలో తానుకావిడెత్తుకుని ముంతలు మోయలేకపోయేవాడు. అలాంటి రైతు యిప్పుడు నాలుగరకల సాగుదారు. తమ్ముడూ తనూ చెరో నలభయ్యెకరాలూ పంచుకున్నారు. దంపతక్కువ. క్రొత్త వరకట్టూ పాబంపూ చేరిపదెకరాలుంటుంది. రేవడి పాతికెకరాలు. గరువు దాదాపు ఐదెకరాలు. ఆరాత్రే నిశ్చయించుకున్నాడు, పంచాంగంలో ఇమిడివున్న భవితవ్యానికి మెట్లువెయ్యడం.

భోంచేసి లంకపుగాకు చుట్టకాలుస్తూ ఆలోచిస్తున్నాడు. పరమటాడి రేవడి పదెకరాలూ రోహిణిలో వేరుశనగ పెట్టాలి, కందికలిపి. మృగశిరరావడంతోనే మొదటి వానకే ఖల్లిచేను అయిదెకరాలూ ఫస్తు బుడమ జల్లించాలి. మిగతా పేరాయచేలో ఐదెకరాలు తొలకరినుంచీ దుక్కి బాగా దున్నించి మిరపతోటెయ్యాలి. ఇంకపోతే మిగతా కొండ్రా బుడమ చేను కోయించేసిన ముక్కా మొత్తం పదెకరాలూ జొన్నచేనే ఉలవకలిపి, గరువులో కత్తిరికినువ్వుచల్లెయ్యాలి. ఎండచిలుత్రంగా ఏర్పడ్డాయి పంతులు చెప్పినజ్యోశ్యానికి! నువ్వులూ వేరుశనగలూ చమురేగదా, పోతే కందులు, బుడమలు ఉలవ జొన్న యెర్రగింజలు. దేవుడు మేలుచేసి సకాలంలో వానపడిందా, దంపంతా ముదర ఊడ్పు అవుతుంది. అరడజను గరిసెలు అక్కళ్ళ పంటకిలోటుండదు. ఈ యేటంతో వీరిశెట్టి అప్పు వెయ్యిమీద అయిదొందలు ఎగిరి చక్కాపోతుంది. స్వప్నంలో గూడా ఆదేఫలితం తాండవించింది. ధాన్యలక్ష్మి తనకు తానే అతన్ని వరించినట్లుంది.

చేరెళ్ళ అమావాస్యరాగానే పాలేళ్ళను మార్చేశాడు. మూడేళ్లు కవులికి పుచ్చుకున్న కరణాల బీడులో కాడి సుగాల కోడెలినీ, పెద్దయెడ్లజతనీ, రెండుగేదలనీ, చూడియావు పెయ్యనీ అప్పగించాడు పైలకుర్రాడికి. ఖంజాయింపుగా మేపుకు రావలసిందని ఆజ్ఞాపించి నెలకి పదిగుంచాలు జీతం యేర్పాటుచేశాడు. మాలల్లో మంచి దిట్ట జియ్యిగాణ్ణి కుదిర్చాడు పెద్దపాలికాపుగా, గరిసెధాన్యం యిచ్చే పరతు మీద. ఇదిగాక కళ్ళం, కట్టా వేరుగానే మాట్లాడుకుంది జియ్యడి పెళ్ళాం మాలి.

మంచిముహూర్తాన ఇదివరకే యేరువాక సాగించాడు.


## 2

బాగానే తొలకరించిందనుకొన్న కత్తెరలోనే గాలివానవచ్చింది కొంచెం విద్దూరంగానే వున్నా తలకట్టు సంవత్సరాలు వచ్చేవి నాలుగూనూ. కొట్టకానికి పేరుపడ్డ ఖర దాటిపోయిందిగదా అనుకున్నారు. నాగమిల్లి మెరక గ్రామం అవడంవల్ల గాలి తాకిడి లేనేలేదు మూడు నాళ్ళు ముసాబుచేసింది అప్పటికే వేసంగి దుక్కులు ప్రారంభించిన రైతులు చక్కగా చాలుదోలి నువ్వులు చల్లేశారు నర్సయ్య ముందుగానే మేల్కొన్నాడు నువుచేను పూర్తిచేసి వచ్చే కార్తెల వ్యవసాయాలకు దుక్కులుసిద్ధంచేశాడు తెల్లవారు ఝామున చుక్కపొడవకుండా లేస్తారు పాలేరులు అరకగట్టిమధ్యాహ్నం వేళ జరిగేదాకా నడుం వంచకుండా దుక్కి సాగిస్తారు

కృత్తిక మొదటిపాదం అవగానే పట్టింపు లేనివాళ్లు గోడకట్లు ప్రారంభించుకున్నారు మంగళవారాలు మినహాయించి తాటాకు యిళ్లవాళ్ళు ఆకు కొట్టించుకుని దట్టంగా యిళ్ళు నేయించుకుంటున్నారు క్రమంగా కత్తెరవెళ్ళి రోహిణి ప్రవేశించింది ఎండలు మెండైనాయి నిగనిగలాడుతూ రేవడినేలను లేచిన నువ్వు మొక్కలు మధ్యాహ్నానికి మాడుమొగం పెట్టుకొని సంజవేళ చల్లగాలి మళ్ళగానే తిరగబడుతున్నాయి

ఊళ్ళోకివస్తే కొరపుగొట్టు వీధుల్లో గూడా విహరిస్తోంది. ఎవరి చెట్టుకాయ అవకాయకి బావుంటుందా - ఈ యేడు మాగాయెంత పెట్టుకోవాలి, అనుకొంటూ ఆలోచిస్తున్నారు గృహస్తులు. ఏటేటా వచ్చే కాబూలు సాయెబులు అప్పుడే నాగమల్లి రెండుసార్లు తడిపిపోయారు, బంగినపల్లి యేమన్నా దొరుకుతుందేమో అని యేసుమతీకి రాత్రిళ్లు సగం మళ్ళీవఱకు గాలి చల్లబడడంలేదు మంచాలు వాకిళ్ళలో వేసుకుని వాటిక్రింద తడిగుడ్డలు చుట్టిన మఱచెంబులూ కూజాలూ పెట్టుకొని శయనిస్తున్నారు స్థూలకాయుల చేతులు తెగలాక్కొస్తున్నాయి, విసనకర్రలతో విసురుకోలేక

రోహిణీ రోళ్ళు బ్రద్దలుగొడుతూనే రెండువానలు కురిసింది పూరిలోకి తొలిసారిగా వేరుశెనగ జల్లిన రైతు నర్సయ్య ఆకుమళ్ళకు అప్పుడే రెండుసార్లు మందగట్టించి దుక్కి మళాగత్తు పూర్తిచేసుకున్నాడు. గ్రీష్మఋతువు వడి తగ్గింది వానలతో వూళ్ళోపూరగాయలు పెట్టడం జోరుగా సాగుతోంది వడగాడ్పులు మందగించాయి మామిడిపళ్ళు ముగ్గేరోజులు. కోటవాళ్ళు కాపులం బిగించేశారు గ్రామంలో ముప్పాతిక మువ్వీసం తొలకరి వ్యవసాయం అయిపోయింది ఇంక బుడమ చేనే తరువాయి



'అత్తోరు పెట్టేరేంటే' అని అడిగాడు. 'ఔనండి' అన్నాను నా మెళ్లో కాసులపేరు ఎందుకో ఎగాదిగా తడవడం మొదలెట్టేడు.

రైతువ రక్షరేకు మృగశిర ఆరంభమయింది నేల నాలుగు చెరగులా చల్లదనం చల్లబడింది. భూదేవి గర్భంలోంచి అమృతమే అవిరిగా పైకుబికిందా అన్నట్లు కమ్మని పరిమళం వెదజల్లుతున్నాయి రేవళ్లు దున్నుతూంటే. కోడెలు పట్టుబట్టి లాగుతూంటే నాగేటిచాలు భూమిని పిండిపిండిగా విడదీస్తోంది. "బుడమచేను యేం చక్కగా అవుద్దిరా - బుట్టెడు గింజలకి

# కరిణీకం ★

బండెడు పంట, చల్లాలిరా - చల్లాలి." హెచ్చరిస్తూ సాగుచేశాడు నర్సయ్య.

బుడమచేనుతో కొంచెం ఊపిరి సలిపింది అతనికి. మర్నాడు ప్రొద్దున్నే అనుపోయించేస్తాడు. పునర్వసు, పుష్యములలో యేటా ఊడుస్తున్నారుగా. ఈ యేడు గూడా కొంచం యిటో అటో అయిపోతుంది. తర్వాతిమాట- మిరపతోటకి యెంత మశాగత్తు చేస్తే అంతపంట. కాగా జొన్న మాట చెప్పనక్కర్లేదు. దుక్కే దానికి మహాలక్ష్మి. సరిగా దున్ని స్వాతి చల్లగా వుండి విశాఖ విసరకుంటే చెప్పినపంట పండుతుంది జొన్న.

పట్టపగటి ఆరుద్ర ప్రవేశం బిందించింది గూడా. ఎర్రనిపురుగులు గరువుల్లో కన్నుల పండువుగా మెరుస్తున్నాయి. రేకలి బండలు లుంగలుగా పడివున్నాయి. కొంగల బారులు రాసాగాయి. వానలుపడే సూచన పూర్తిగా పోలేదు. దొడ్లల్లో దొంప పాదులికి గొంగళ్ళు ప్రారంభించాయి. జల్లుగా కన్నెపడుచులు పదాలు పాడుకుంటూ నువ్వు చేలకూ వేరుసెనగకూ గొప్పు తవ్వుతున్నారు. గొప్పుదవ్వులు, కలుపుతీతలు, ఊడ్పులు, కోతలు - ఇవి పల్లె జనానికి యెంతో ఆనందమయసన్నివేశాలు. బుగ్గముడి మీసాలభూకామందుల అదలింపులు, పుర్రకారు చిన్న కాపుల సకిలింపులు, మధ్య వయస్కుల సరాగాలు- అదృశ్యాకే నేత్రోత్సవాలు.

ఆశించినంతగా ఆరుద్ర కురవలేదు. ఆనుమళ్ళకు చెరువులు తీశారు. వంతుల ప్రకారం తడుపుకున్నారు. నర్సయ్య క్రొత్తపుంకట్టకి గూడ వేత తప్పిందిగాదు. రేవటి వ్యవసాయాలు గూడా ఆరిపోవడం మొదలెట్టాయి.

పునర్వసురావడంతోటి వాతావరణం మారింది. వోదురుగాలి రేగింది. మేఘాలు రావడం, ఆకాశమంతటా బెడగొండవలె మబ్బుక్రమ్మడం - ఇంకలేదు మొత్తేస్తుందను కోవడం - పడమటిగాలి పారద్రోలేయడం జరుగుతోంది. కొందరు పెద్దలు ఆరుద్ర బిందించింది. అఖవై రోజులు వొరుపు. అన్నారు. పునర్వసు ఆయమాయి గారడీగా దాటేసింది. ఎక్కడలేని పెట్టుబడులూ పెట్టి కలుపు తీతలూ, గొప్పు తవ్వులూ సాగిస్తూనే వున్నారు రైతులు.

## 3

పుష్యమి ప్రవేశించింది. వడగాలితో పాటు యెండలుబయలుదేరాయి. పుంతల్లో ఇసుక సలసలకాగి కాళ్ళు బొబ్బ లెక్కుతూంది. ప్రొద్దున్నే లేచిన నర్సయ్య వైశాఖంలో యీనిన తొలుచూరు ఆవెయ్యని పాలు తియ్యబోయాడు. ఎప్పుడూ లేనిది నేడు తన్నేసింది. అది దుశ్శకునం అనిపించింది. ఇంట్లోపాడి గొడ్డు అదొక్కటే. దాన్ని విసుక్కుంటూ తువ్వాలు భుజాన వేసుకుని బుడమచేను కలుపు తీయించుకోవడానికి చక్కాబోయాడు. ఇరవైమంది వుంటారు కూలీలు. వేళకి పనిలోనికిరాలేదు వాళ్ళు. చికాకు పడ్డాడు. అసంతృప్తితోనే పని మొదలెట్టారు కూలీలు. మధ్యాహ్నానికి ముంత తెచ్చాడు పెద్దకొడుకు అచ్చయ్య. ముంత చెట్టుకు వేళ్ళాడగట్టి ప్రక్కపొలంలో వున్న కుంటకి వెళ్ళాడు నీళ్ళకి. తిరిగివచ్చేసరికి కాకులువాలి ముంత బోర్లపడింది. ఉస్సురు మన్న ప్రాణంతో ముంత నేలకేసి కొట్టి పొమ్మన్నాడు కొడుకుని యింటికి. కూలీల్ని మరిరెండుసార్లు గదమాయించాడు. "అదిగో—అతుంగ అలా గేనట్రా - ఎక్కడినారి అక్కడే వుండే మాలీ - వెర్రిచామని దిగవేట్టేశారా?" ధుమధుమలాడాడు నర్సయ్య.

వేళ మళ్ళిపోయింది. ములకోలకర్ర భుజాన వేసుకు యింటికి బయలుదేరాడు. రామకోవెల దగ్గరకు రాగానే అక్కడ కరణం మునసబూ పెద్దకాపూ వీరిశెట్టీ అవుపించారు. పంచాయతీబోర్డుబారి జంబుఖానా మాసిపోయినది రామకోవెలపై పరుపబడి వుంది. మూడుసార్లు ఆడిపారేసిన పేకముక్కలు బరువుగా కలుపుతున్నాడు వొకమూల కూర్చున్న కరణం. వేస్తున్నారు పేస్తు అయిదుగురిమీద. పైవాళ్లు ఉత్సుకతతో చూస్తున్నారు పేకాట. ఆ ఆటలో పైవాళ్ళకున్నంత ఆసక్తి ఆడేవాళ్ళకి వుండదే వుండదు. ఎవడేనా ఎత్తుకుంటే చాలు ముక్కల్ని; పైవాళ్లు మందగా వాడి వారకి యెగబడతారు. పంచేశారు - మూడో యెత్తు యెత్తుకున్నాడు వీరిశెట్టి. రెండు దెబ్బలతో అరడజను తురుపులు లేనిదే మూడో యెత్తు కూడా వేయని వీరిశెట్టి యెత్తుకునేటప్పటికి ఆటగాళ్లలో సంచలనం బయలుదేరింది. మంచికట్టుగా వుంది ఆట. చివరకి కుదేలయింది. కాని మేజామీద కుదేలైనా అఖవై రేలకు పైగా నిల్వవున్న సావుకారు బిక్కమొగం వేసి తల పైకెత్తాడు. అర్ధణా చొప్పున పంచేశాడు-బిల్లుకానులు. పంపకం అయి తలెత్తగానే పొలంనుంచి యింటికొచ్చే నరసయ్య కనుపించాడు శెట్టికి.

"ఏఁ వోఁయ్ - బావా! సాయంత్రం వోసారి కనబడు. మాట్లాడే పని వుంది" అన్నాడు వీరయ్య.

"ఆఁ- ఆఁ-అలాగే—" విస్సాటంగా సమాధాన మిచ్చి రామకోవెలలో వున్న జనంవైపు తేరిపారజూసి గిరుక్కున ఇంటి సందులోకి మళ్ళి పోయాడు నర్సయ్య.

"ఏఁ - ఏమాత్రం యివ్వాలేటి" కటువుగా అడిగాడు చుట్టకొనపంటితో గిల్లుతూ పెద్దకాపు.

"పదిహేను వందలు పైచిలుకు. అదుగో ఇదుగో అంటాడు అడిగినప్పుడల్లా. క్రొత్త అమావాస్యనుంచీ ధరలు పడిపోయాయి. మెల్లిగా రాబట్టుకోవాలి" అన్నాడు, మునసబు పంచిన ముక్కల్ని తీసుకొంటూ శెట్టి.

"అదేదో త్వరగా చూసుకో - లేకపోతే ఈ ధరలుగూడా దిగజారితే చిక్కుపడాలి. అతగాడితో మరీకష్టం వ్యవహారం. కోర్టుకు గూడా ఎక్కాలేమో" - ఆలోచన పెనవేశాడు పెద్దకాపు.

"ఏం - నర్సయ్యది అంత మొండిపద్దా?" ఆశ్చర్యంతో కరణం ప్రశ్నించాడు.

"మీకేం తెలుసునండీ చిన్నతనం. నర్సయ్యతో పనంటే ఇనపసుగ్గిళ్లు. అనపసుగ్గిళ్లు గాదు" వగరుగా వుంది పెద్దకాపు వ్యాఖ్యానం.

సాయంత్రం పెద్దకాపు బుర్రలో చిన్న అల బయలుదేరింది. "ఇంకా ఏడాది దాటదు, తనూ తమ్ముళ్ళూ కలసి నర్సయ్యమీద ఛార్జి పెట్టి. ముప్ఫయ్యేళ్ళుగా జమీందారు గారితో సమాన ఫాయీని వూళ్ళో నిరంకుశత్వం సాధించిన తనపై తిరుగుబాటు లేవదీశాడు నర్సయ్య. కాని ఛార్జిలో అతనే గెలిచాడు. బి. ఏ., పాసయిన కరణాన్ని సాక్ష్యం వేసుకున్నాడు. ఆయన వాఙ్మూలం విన్నాక తననూ తమ్ములనూ చూసి విస్తుపోయాడు మేజస్ట్రేటు. బేషరతుగా కేసు కొట్టేశాడు. "కరణంగారు ఆపు చేశారు - లేకపోతేనా, నష్టపరిహారానికి దావాదాఖలు చేసేవాణ్ణి అన్నాట్ట గూడా నర్సయ్య, చాటునా మాటునా. ఇప్పుడు మళ్ళి అదను దొరికింది. కరువురో జాల్ని


ఉత్తర హిందూ దేశ యాత్ర

**శ్రీ సీతారామ యాత్ర స్పెషలు**

**విశాఖపట్టణము.**

**50** క్షేత్రములు **6000** మైళ్లు **55** దినములు

రూ. 330-0-0 టిక్కట్టు, భోజనముతోసహా.

తే 22-3-53 దీ వాల్తేరు నుండి బయలుదేరును.

వివరములకు : —— Phone : 128.

ఆర్గనైజరు, బి. యస్. స్వామి,

C/o కె. వి కామేశ్వరరావు, బట్టల వ్యాపారం,

మెయిన్ రోడ్, విశాఖపట్నం.

పురస్కరించుకుని తనచేత కీలుబొమ్మగా వున్న శెట్టిని పెట్టుకుని వొక ఆట ఆడించొచ్చు. కరణం ఈ దఫా ఎలా నిలబెడతాడో వీణ్ణి చూడాలి" అజవజ్యోపడిలో కాటికి కాళ్ళు చాచిన పంతునిరంకుశత్వం మళ్ళీ చిగురెయ్యడానికి మొదలెట్టింది.

భోంచేసి చుట్ట కాల్చుకుంటూ బయలుదేరాడు నర్సయ్య వీరిశెట్టిదగ్గరికి. కాస్త పిచ్చాపాటీ సాగనిచ్చి, బాకీమాట మొదలెశాడు శెట్టి.

"ఆఁ - మునిగిపోయిందేమిటీ? నెల్లాళ్లలో నువ్వు లమ్మేస్తాగా - వేరు శెనక్కాయ రానీ - బుడమలకో మువ్వాతిక మువ్విసం తేలిపోతుంది" అంటున్నాడు ఘరానాగా నర్సయ్య.

"కాలంచూస్తే ఎత్తనాటుగా వుంది. ధరలు పడిపోతున్నాయి. నేనూ వొకచోటునుండి తెచ్చిందేగాని రొంటివూట గాదుగదా" చల్లగా నర్సయ్య హృదయాన్ని జాలితో గిలుపుతున్నాడు శెట్టి.

"ఈ పేదర్వులకేంలే - డబ్బంటే నీ బాకి దిగబెడతానా? వడ్డీకి వడి గుర్రాలాగవు. నాకుమాత్రం నొప్పిగాదూ" అన్నాడు నర్సయ్య.

"అబ్బే - అదేలే - త్వరగా తేల్చెయ్. నువ్వుమాత్రం అనవసరంగా చిక్కుల్లో యిరుక్కుంటావా?" శెట్టిగారి చివరి చురుకు చీకట్లో నర్సయ్య ముఖాన్ని చికిలించింది.

అక్కడనుండి యెకాయెకీని కరణంగారింటికెళ్లాడు నర్సయ్య. జరిగిన సంగతి మనవిచేసుకున్నాడు. కరణంగారికి వూళ్లో మళ్ళీ వొక తుపాను లేస్తుందని మాచాయగా తోచింది. "మనం ఇంకో దెబ్బకి సిద్ధపడాలి" అన్నాడు నర్సయ్యతో. కొంచం చకితుడై "ఫర్వాలేదులే బాబూ - మీరు కలాన్ని కనిపెట్టివుండురూ. వూళ్లో గొడవవస్తే కరణాలకి పండుగ. కాకపోయినా ఊరుమీద వూరుపడ్డా కరణం మీద కాసుపడదు - రోజులూ మారుతున్నాయి" నర్సయ్య ఛలోక్తిగా విసురుకుపోయాడు.

"కూర్చోవయ్యా - వీరయ్యా!" శ్రేష్ఠికి పెద్దకాపు స్వాగతం పలికాడు. "ఏం - లెఖ్ఖకొవాలా" వణుకుతున్న కంఠంతో ప్రశ్నించాడు శ్రేష్ఠి. ఏదో పెద్దపనిలేనిదే పెద్దకాపు తనకు కబురు చెయ్యడు. గొడవ లేకుండాకూడబెట్టుకునే మనిషి వీరయ్య. చల్లగా బదుళ్ళిచ్చి రూపాయికి బేడలు వడ్డీ గుంజడంలో ఆయనకు పెట్టింది పేరు.

"నర్సయ్యమాట యేమాలోచించావు," పెద్దకాపు అడిగాడు. అరుగుమీద రెండో వారెవరూ లేదుగదా అని రెండుసార్లు పరకాయించి పెదిమలు మెదిపి సంగతి చెప్పాడు శ్రేష్ఠి.

"వారంరోజులు పోనిచ్చి మళ్ళీ అడుగు- నీలో కరుకుదనం లేదుగదా. ఇవ్వకపోతే ప్లీడరు నోటీసు కట్టిచూస్తా యీ తడవ యే దారి కొస్తాడో నర్సయ్య. కరణం కాస్తాడో వీణ్ణి మరెవడు... నువ్వు మాత్రం బిగబట్టు" ముడిగా అన్నాడు పెద్దకాపు. తటపటాయిస్తున్నాడు శ్రేష్ఠి. తన తండ్రి నాటినుంచీ పెద్దకాపు ఎంత చెబితే అంత తమ కుటుంబంలో. జీ అంటే జీ - జా అంటే జా. "ఏంటోయ్ ఆలోచిస్తున్నావ్ దేనికి? బిళ్ళబెత్తుల్లా రూపాయలు వొళ్లో పోసుకునేది నువ్వా నేనా? ఇంక మద్దత్తుమాటంటావూ నాకు వొదిలెయ్. ఖర్చులతో మూడురోజుల మధ్యాహ్నానికి డిక్రీ యిస్తుంది కోర్టు. మీనాన్న టైములో యెన్ని జప్తులు, డిక్రీలు అమలు జర్పించానూ." అని పెద్దకాపు అంటూంటే "ఊఁ" అనక తప్పిందికాదు శ్రేష్ఠికి.

పాచికపారింది అనుకున్న ప్రకారం. పెద్దకాపు చెప్పినట్లు ఖచ్చితంగా అడిగాడు శ్రేష్ఠి నర్సయ్యని. "ఇచ్చుకో నోటీసు. ఇంకా ఏమైనా చెయ దలుచుకుంటే కానియ్. ఇప్పుడు నా చేతిలో కానీలేదు." అని సమాధానమిచ్చాడు నర్సయ్య. మరునాడుదయాన్నే కోర్టుకి ప్రయాణమయ్యాడు వీరయ్య. అరు లోజుల అనంతరం నర్సయ్యకు నోటీసు వచ్చింది. పోస్టు జవాను నర్సయ్యచేత తిరుగు రసీదుమీద వ్రేలిముద్ర నొక్కించి కరణంగారిచేత సాక్షి వ్రాలు చేయించుకున్నాడు. నోటీసు సాకల్యంగా చదివి వినిపించాడు కరణం. వారం రోజుల్లో సొమ్ము చెల్లించనియెడల దావాచేసి నర్సయ్యవల్ల శ్రేష్ఠి కోర్టు ద్వారా ఖర్చులతో సహా రాబట్టుకుంటాడు. నర్సయ్యకు ధైర్యం చెప్పి యింటికి పంపి ఆలోచనలో మునిగాడు కరణం. సంస్కారంవైపు ముదిరిపోయిన గ్రామీణ నిరంకుశత్వం మళ్ళీ వొక గొడ్డలిపెట్టు పెడుతూంది. నోరూ వాయీ లేని గ్రామస్తులు దానికి యెదురీద లేక లొంగి మగ్గి మాడిపోతున్నారు. పాపం! ఈ మూగజీవాలకి తెలిసినవాళ్ళు దారి చూపించినా, వాళ్ళు ధైర్యంగా నడిచి ముందుకు సాగే విధం లేదు. వాళ్ళకి శక్తీ లేదు——

## 4

పుష్యమి గూడా వొరుపడంతో తొలకరి వ్యవసాయాలు మాడుమొగం పట్టాయి.! "ఆరుద్ర బిందించింది పూరిక్కే పోతుందా అజనై రోజులు వొరుపు. దానికి దాఖలా ఆషాఢ శుద్ధపాడ్యమి వెల్లగా కునికింది. ఆవేళ మబ్బుతునకన్నదే లేదు ఆకాశంలో. ఈ యేటికి వర్షు పండవ్" జోస్యం చెప్పారు గ్రామపెద్దలు. లేబరు జనంలో అప్పుడే బువ్వకి అలమటింపులు బయలుదేరాయి.

పొలాలు అజమాయిషీ చేసి వస్తున్నాడు కరణం. వాళ్ళ వీధికి నర్సయ్య యింటి ముందునుంచే రావాలి. సాగుబడులు నోటు చెయ్యడంకొంత ఆలస్యమైంది. రోహిణి కార్తెకువలె ఎండ తీక్షణంగా వుంది. వీధి వెంబడివస్తున్న ఆయనకి "తమ్ముడుగారూ" అన్న స్త్రీకంఠస్వరం వినబడింది. పిలుపు విని నర్సయ్య గృహంవైపు మళ్ళాడు. పట్టిమంచం హాలులోవాల్చి తెల్లదుప్పటి పరచి సిగ్గుతో గదిలోకి జారింది నర్సయ్య చిన్నకూతురు గౌరమ్మ. "ఏఁవమ్మా! బావింకా రాలేదూ? సొమ్ముకిలా వుంది తిరుగుతున్నాడు" కరణం ప్రారంభించాడు. అల్యూమినియం గ్లాసునిండా పెరుగు దాహానికిచ్చింది నర్సయ్య భార్య వెంకయ్యమ్మ. "దాహం పుచ్చుకోండి. మరిడెమ్మ అమాస కొణ్ణుంచియాక గుండా పనపడుతున్నారు. చేసిన ఎవసాయాలు ఆ వరసని మండుకుపోతున్నాయ్. ఇంక డబ్బెక్కడ పుడద్ది? అక్కడా ఇక్కడా కలుపుదీతలకి చేసిన బదుళ్లు మూడొందలు దాటేయ్. గోరుచుట్టుమీద రోకటిపోటులా యీ శెట్టిగారిగొడవ." జాలిగా చెబుతున్న ఆమెను వోదార్చాడు కరణం "అలాగే మరీ - కష్టాలొచ్చేప్పుడు కట్టగట్టుకు పడతాయ్. ఓపిక పట్టాలి" అంటూంటే ఆమె ధైర్యంతో "తమరో సాయం చేసిపెట్టాలి. పిల్లదానికి పెళ్ళినాడు అత్తోరు బెట్టిన గుజ్జుకాసుల పేరుంది.

దానిమీద రెండువేలు ఎక్కడైనాయిప్పిస్తిరా - నే చక్కదిద్దుకుంటూ వచ్చినా పద వచ్చినట్టుండదు. పడిన గోడలుపడి వట్టేవుంటాయాండీ? ఆయన్ని కోర్టుకీడిస్తే మాప నేంగానూ? గంపెడూళ్లో కాసంత పరపతిలేకుంటే గడప లేమండి బతుకు"

ఆమెసాహసానికి దిగ్భ్రమ చెందాడు కరణం. గదిలోకి వెళ్ళి గౌరిని అడిగిపెట్టెతాళంతీసి కాసులపేరు కరణానికిస్తూ "తమ్ముడుగారూ! రెండో కన్నెరక్కుండా తమరే ఈపనిచేసి పెట్టాలి. ఆయనికూడా తెలీనీకండి - పిల్లదాని అత్తోరు యేమో అనుకుంటారని ఇదవకండి.


## మీకు వివాహమైనదా?

రసవత్తర విషయాలెన్నో గల అపూర్వ పుస్తకం. రచయిత: బి. విశ్వేశ్వరరావు. వెల 0 3-0 విపివతికి 0-3 9 పంపండి. ఏజంట్లు కాపీలకు 25% మినహా ఇంచుకొని సొమ్ము పంపండి

బి. వి. జగన్నాథ్ అండ్ కో,

పి. బి. 1859 :: మద్రాసు-1.

# కరిణీకం

ఇవాళ మనకొచ్చింది; రేపు వాళ్ళకి రావచ్చు" అనిముగించింది వెంకయ్యమ్మ. తనపై ఆమెకు గల నమ్మకానికీ ఆమె తనపై పెట్టుకున్న భరోసాకీ కరణం ఆశ్చర్యబడి "ఎంతమాట! ఇంక తిర్వాత పని చేయిస్తాను" అంటూ లేచాడు. కౌసుల పేరుగా వంచాని చుట్టబెట్టుకుని త్రుటిలో ఇల్లు చేరుకున్నాడు. ఆతని భవిష్యత్తు ఇప్పటిదాకా నట్టనడి సంద్రంలో చుక్కాని జారవిడుచుకున్న నావికుని వలె వుంది. పోయిన చుక్కాని యీ కౌసుల పేరుతో చేతికి చిక్కింది.

రాత్రికి ఊరినుంచివచ్చిన నర్సయ్య కరణంగారిని కలుసుకున్నాడు. తనకు సొమ్మిస్తానన్న ఆసామీ పెదవి విరిచాడు. "ఇవాళ సోమవారం. బుధవారందాటితే శెట్టి కోర్టుకి వాతాడు. తిరిగి తిరిగి నాకు విసుగ్గా వుంది. చేనుజూస్తే ఏడుపొస్తోంది. ఏం చెయ్యమంటారూ?" జాగుప్సతో ప్రశ్నించాడు. కరణం లీలగా నవ్వుకున్నాడు. "ఫర్వాలేదు నర్సయ్యా - నేనొకచోట బదులు మాట్లాడేను. రేపు మంగళవారం పట్టిం పుందన్నారు. బుధవారం మధ్యాహ్నానికి రెండువేలు వచ్చే యేర్పాటు" అంటూంటే "దణ్ణాలు బాబూ! నీయిల్లు వెయ్యేళ్ళు మొదలై పోమికి గాని వెనుకాడుతున్నారేమో - బావయ్ గారూ? తనఖా గావలిస్తే మన దంపంతా రాసిచ్చేద్దాం" అన్నాడు నిలద్రొక్కుకుని నర్సయ్య.

బి. ఏ. ప్యాసయ్యుండి - యాభయ్యెకరాల సుక్షేత్రం ఇనాం పల్లం గలిగి - మునసబ్లాంటి రైతుల్ని చేతులో వుంచుకుని, పూర్వీకకరణీకం చేస్తూ రెండువేలు పుట్టించలేకపోయానంటే ఎంత నామోషీ" హుందాగా దబాయించాడు కరణం.

బుధవారం ప్రొద్దుటేసరుకుమీద రెండువేలు బదులుకావాలని వీరయ్యదగ్గర కొచ్చాడు కరణం. శెట్టికి తాకట్టుమీద బాకీ పెట్టడం మహాసరదా - సగానికి సగం విలువయిస్తారు. వడ్డీమీద. "డబ్బు లేదు బాబూ! మీరెరుగనిదేముందీ - దావాలూ దస్కాలూ అయితే గానీ రాలడంలేదు. పైగాయిచ్చిందానికి అక్షింతలు" మొదలెట్టాడు శెట్టి. "అత్యవసరం ఇచ్చితీరాలి మాబంధువులకు ప్రాణగండంగావుంది" వొత్తిడిచేశాడు కరణం. "నాదగ్గిర డబ్బు లేదు నమ్మండి. మీ కిష్టమయితే రేపు రాత్రికి పట్టుకొస్తాను మామమగారి వూరెళ్ళి. వడ్డీ నూటికి రూపాయికి తగ్గరు" మంచి ఎత్తు ఎత్తాడు శెట్టి. సరే" అని గావంచాలో పొందుపరచిన గుబ్బపు కౌసులపేరు విప్పాడు కరణం. కౌసులు లెఖ్ఖపెట్టాడు పావుకోదు. "ఎవరిదండీ తమ్ముడుగారూ" పళ్ళికిలిస్తూ అడిగాడు. "మావోదినెగారిది వాళ్ళకేదో దండుగది వ్యహారమొచ్చి నిన్న రాత్రి మనిషిద్వారాపంపింది" ఛలోక్తిగా సమాధానమిచ్చాడు కరణం.

కరణం దగ్గిరే రూపాయవడ్డీ పుచ్చుకుంటున్నందుకు శెట్టికి గుండె పీచుపీచుమంది.




భారత దేశపు అత్యంత నమ్మకమైన
రేడియోలు ... ఏలనంటే, అవి 'మాన్సూనైజ్డ్'*

* అన్ని వాతావరణ పరిస్థితులలో చక్కగా పనిచేయుటకు గాను ఈ రేడియోల భాగములన్నియు మామూలు అలవాటుకన్న 16 రెట్లు సార్లు అధిక నిర్దుష్టంగా ట్రాపిక్-ప్రూఫ్ చేయబడినది.

మోడల్ A-346: 5 మల్టి-పర్పస్ రిమ్‌లాక్ వాల్వులు. 5 వేవ్ బ్యాండ్లు: అదనపు స్వీకరుము మరియు గ్రామఫోను కలుపులకు వసతి: ఎత్తు తక్కువ పీఠముతో ఆకర్షణీయమగు కొయ్య క్యాబినెట్. AC మెయిన్లకు మాత్రమే.
మోడల్ U-346: పైరావివరెనే కాని AC లేక DC మెయిన్లకు.

గమనిక: అనుమతి పొందిన డీలరువద్ద కొనబడిన నేషనల్-ఎకో రేడియోలకు మాత్రమే ఫ్యాక్టరీ గ్యారంటీ యున్నది. డీలర్లవద్ద నేషనల్-ఎకోవారి అనుమతి పత్రమును చూడగోరుడు.

నేషనల్-ఎకో

ఫ్యాక్టరీ ప్రతినిధులు:
జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
1/18 మౌంట్ రోడ్డు, మద్రాసు — 36/79 సిల్వర్ జూబిలీ పార్కు రోడ్డు, బెంగుళూరు
బొంబాయి — కలకత్తా — ఢిల్లీ

G.B.A. 7974

"అయినా - నాకేం భూమా - బుట్రా? తీరొవ్వలకే దెబ్బకే భయపడ్డానికి." హృదయం భరోసా యిచ్చింది. అనుకున్న ప్రకారం లక్ష్మీవారం మధ్యాహ్నం మూడుగంటలకి రెండుకట్టలు - వొక్కొక్కదానిలో పదేశి అశోకచక్రం నూర్రూపాయల కాగితా లున్నవి కరణంగార్కి అందజేశాడు శెట్టి. "నీ ధర్మమా అని అవసరం గడిచేవు వీరయ్యా." అంటూ సొమ్ము లెఖ్ఖ పెట్టుకుంటున్న కరణంతో "ఆ-వూరికే యిచ్చేతేంటండి మావయ్యా - వడ్డీ - వద్దనుకున్న వాణ్ణయినా వ్యాపారంలోకి దింపుతుంది" అన్నాడు శెట్టి. మాటలో కించిత్తూ దొరకని శెట్టి చతురతకు కాగితంమీద కాస్తయినా దొరకని కరణం మెచ్చుకున్నాడు.

దావా దాఖలయింది కోర్టులో. వ్యవసాయదారుల ఋణాలకి నూటికి నెలకి యేడణాల నాల్గు పైసాలకంటె యెక్కువ వడ్డీ చెల్లదని ప్లీడరు సలహా యిచ్చాడు శ్రేష్ఠికి. కోర్టులో డబ్బుకడితే ఖర్చులు తగులుకోవు అని గుండెనిబ్బరం చూపాడు కరణం నర్సయ్యకి. వాయిదాకిముందే అసలీ వాయిదాల మింజుమలై పదిహేడు వందల యాభయ్యెనిమిది రూపాయల తొమ్మిదణాల యేడుపైసాలున్నూ నర్సయ్యచేత చెల్లిపించి కోర్టువారివల్ల రశీదుపొంది నెలికి బడ్డారు కరణం నర్సయ్యలు. వీరయ్య శ్రేష్ఠి టిక్కుమొగం పెట్టుకొని ప్లీడరుఫీజు పదిహేనూ, గుమాస్తాఫీజు నాలుగు రూపాయలూ చెల్లించి మంచం మిఠాయి యేబులం కొనుక్కుని తింటూ దారిలో ధర్మయ్య నూతిలో కడిపెడు మంచినీళ్ళు పట్టించి యెనిమిదిమైళ్ళదూరాన్నీ యెకాయెకీని సాగనంపి కాళ్ళు పుళ్ళుచేసుకుని రాత్రి యెనిమిదింటికి నాగమల్లి చేరుకున్నాడు.

## 5

ఆశ్లేష వచ్చిందని ఆశపడ్డారు రైతులు. ఆయమాయగా రడీగా కురిసింది. ఆకుమళ్ళు ముడుచుకున్నాయి. నువ్వు మొక్కలు తలలు విప్పుకున్నాయి. పాదులకి గొంగళ్లు లంగజుట్టాయి. "పడితే యీ కార్తెలో పడాలి, ఊడ్పు లేకుంటే వరిపంట సున్న" అనుకున్నారు ప్రజలు. వేరుశెనగ పిల్ల ఊడల్ని దింపుతూ పిందె వెయ్యడానికి తాపత్రయ పడుతోంది. బుడమచేలు మాడిపోయే గతి వచ్చింది. రేవడిభూమి నెరియలు దీసింది. చెరువుల్లో నీళ్ళు యిగిరిపోయాయి. పొరుగూరి పొలాలలోవున్న నూతులకెళ్ళి నీళ్ళు దెచ్చుకుంటున్నారు. కరువుపనులు చేయించమని ప్రభుత్వానికి అర్జీలిచ్చారు గ్రామాధికారులు. లేబరు జనం గాదులకి కన్నాలేస్తారని భయాలు బయలుదేరాయి. నర్సయ్యకు మాత్రం ఆశ చావలేదు - "మఖలో కురిస్తే మదురుమీద కర్ర గూడా పండుతుంది" అనే ధైర్యం అతనికి. శ్రావణ మేఘాలు వస్తున్నాయి - ప్రయోజనంలేదు. చాగలి నాటునితప్పించి వర్షిస్తున్నాయి.

శ్రావణ పట్టేపంపారు గౌరికి అత్తవారు. చిన్న చిన్న చిల్లరనోములు తీర్పించింది వెంకయ్యమ్మ గౌరికి. అల్లుడు సూర్యనారాయణ ప్రతి మంగళవారానికీ శుక్రవారానికీ గౌరిని పరకాయిస్తున్నాడు. "పేరంటానికి వెడుతుంది. పట్టుచీర కట్టుకుంది. మిగతావన్నీ ధరిస్తుంది. పోనీ యీపర్వదినాలనైనా ఆయెంప కన్నెరుగని కాసుల పేరుకి స్వేచ్ఛా వాయువు పీల్చే భాగ్యం వుండదూ - కాదు, యేదో కారణంవుండి తీరాలి" అనుకున్నాడు. రెండు దఫాలు అడుగుదామని ప్రయత్నించాడు. నును సిగ్గూ, భేషజమూ నివారిస్తున్నాయి.

మఖకార్తె ప్రవేశించింది. ఇది పోతుకార్తి. అసలేకురవలేదు. మిగిలిన కాసిన్ని బుడమకర్రలూ మాడి వూరుకున్నాయి. ఏ తల్లి చలవో అనుకున్నారు వూరంతా. ఏవూరు మునసబో గాని అన్నాట్ట "కన్నెబొందు గోస్తే కణేల్మని కొణ్ణి గోయిస్తా పోలేరమ్మకి." అలాగే ఆయేడు కన్నెబొందేగోశారట. వూరంతా ఉడికిపోతున్నారు. అప్పుడే వొకరిద్దరిగా దెలకు కన్నాలుగూడా వేశారు? అలగా జనం అనుకున్నారు కొందరు. "ఏమో పాపం పుణ్యం భగవంతునికే తెలియాలి" అన్నారు క్రొత్తకోడళ్లు చాటుగా. ఉన్నమా రాజులు గాదెలో గింజలు గదుల్లోకి మళ్ళించేశారు.

చాగలివాడు ఘోరకలిగా వుంది. మాల పడుచులు మధ్యాహ్నం స్నానమాడి గొంతెమ్మను లేవదీసుకుని పదాలుబాడుతూ వీధులుంట బయలుదేరారు. వీళ్ళపాటలికి చినుకుపడుతుందని వినికిడి. కానిమగకార్తెకి మమకారం ఉంటేగా? గుంపులవాళ్లు రెండుసార్లు తిరిగిపోయారు. ఇంటికో తవ్వెడు బియ్యం డబ్బా యిప్పించమని. దండుపుంతలో వూళ్లమునసబులంతా చాటింపించారు. దొంగలభయానికి హడలుతున్నారు జనం.

మిరపనార్లకు కావిళ్ళెత్తలేక చస్తున్నారు కుర్రసజ్జు. నర్సయ్య మిరపతోటే మానుకున్నాడు. కోసిన నువ్వుచేనంతా కలిపి గూనెడు గింజలవలేదు. అంతా తప్పగింజే - ఆరుగుంచాలు పోసినా గానుగ వడంలేదు. వేరుశెనగచేలు వెనుకబడ్డాయి. వరి ఆకులు కణుపులేశాయి. మఖకార్తెతో పూర్తిగా ఆశలుమాసి కన్నెబొందుతో బుడమచేలు పీకేశారు గ్రామస్తులు.

పుబ్బగూడా మఖలానే మాయచేసింది. తొలకరివ్యవసాయాలు తీసేశారు. ఎకరానికి ఇరవైబస్తాలకు తక్కువ రాలవనుకున్న వేరుశెనగచేనంతా పీకితే ఐదుబస్తాలకాయలొచ్చాయి నర్సయ్యకి. "పదివేల బస్తాలైనా అయే బుడమచేను వూరిలో పాడయింది" అనుకున్నారు రైతులు. "గేదె చస్తేనేగాని పాలు బయటపడవు" విఘ్నేశ్వరుని చవితికికాస్త చిలకరించబట్టి వేరుశెనగవిత్తనాలైనా దొట్టింది. లేకపోతే ఆ ఆశ గూడాలేదు.

రైతుకిమాట యిచ్చిందిట ఉత్తర-"గంపయెత్తిస్తానని" వచ్చిపడింది ప్రథమపాదం మామూలుగానే సాగింది. రెండో పాదంలో రెండు దుక్కులు గురిసింది. నేలలో నెరియలు సర్దుకున్నాయి మళ్ళీ దుక్కులుబట్టారు అంతా జొన్నచేనే. మెరలకల్లో ఉలవలూ పెసలూకలిపి చల్లారు. పల్లాల్లో మినుము, జనుము. చల్లారు.

చెరువుల్లో నీరు చేరుకుంది. భూమి పచ్చబడింది.

వీధుల్లో మళ్ళీ పల్లెపడుచులు "పాండవులు పాండవులు తుమ్మెదా పంచపాండవులే తుమ్మెదా" అంటూ జట్లుగా బయలుదేరారు. శేషన్న మేష్టారు గిలకలు పట్టించారు "పంటల్లేవని పండుగలు మానుతాయా" ఉలవమొక్కలూ రాగిదమ్మిడీల వలె తమ్మెలేసుకు వస్తున్నాయి. ముద్దరాళ్లవలె మచ్చ మచ్చ ముఖాలు ముడుచుకున్నాయి కన్నె జొన్నమొక్కలు.

విజయదశమికి మళ్ళీ వచ్చాడు సూర్యనారాయణ ఈసారీ కాసులపేరు మీదనే వుంది అతని ధ్యాస. శ్రీచంద్రశేఖరస్వామి వారి ఆలయంలో కన్యకాపరమేశ్వరిపూజకు వెళ్ళివచ్చిన గౌరిని గదిలో నిలవదీసి అడిగాడు. "కాసులపేరెక్కడికిపోద్ది? కొంచెం ఎబ్బెట్టుగా వుంది అమ్మకిస్తే దాచింది" యుక్తిగా సమాధానమిచ్చింది గౌరి. నమ్మకతిప్పింది గాదు నర్సయ్య అల్లుడికి. ఆడది అబద్దమాడితే గోడబెట్టినట్లుంది. అత్తగారిని అతగాడు అడగనేలేదు.

దసరానుండి పండుగలవరుస ప్రారంభం. పల్లెటూళ్ళలో అట్లతదియ వొక వేడుక. వాయినాలు తీరుస్తారు క్రొత్త పెళ్ళికూతుళ్లు. పూజలు చేసుకుని చేతులకి కట్టుకొనే తోరాలకట్ట, గోరింటాకుతో పండి పండువగా వున్న కోమలహస్తాలకో అలంకరణం. తద్దికి అల్లుళ్ళు గూడా వస్తారు - ఊయలలూ, ఆటపాటలూ వుంటాయి. సూర్యనారాయణకు కాసులపేరు విషయం విడిపోని సమస్యగా వుండిపోయింది. సాహసించి అత్తగారిని అడిగాడు. ఆమె ఆ

(52-వ పేజీ చూడండి)

# ★ కరిణీకం ★

(11-వ పేజీ తరువాయి)

కూతురికి తల్లి గాదూ! "మీ మామగారు పెట్టెలో పెట్టుకు తాళం వేసుకెళ్ళారు - రాగానే యిస్తాను. కావాలంటే పిల్లదాన్ని కట్టించి కట్టించి అడిగావుట - మునుపూ ముందూ మేం యెవరికైనా వొక దమ్మిడీ కాజేశామూ?" అని యెత్తి పొడిచింది. దొంగకు తేలు కుట్టినట్టు వూరుకున్నాడు కొత్త అల్లుడు. ఈదఫా వచ్చినప్పుడు మామ గారిని ఖచ్చితంగా అడిగెయ్యాలని నిశ్చ యించుకున్నాడు.

## 6

కాలం పడి తిరిగినకొద్దీ నరసయ్యకి నిద్ర పట్టడంలేదు. ఈమధ్య కరణంగారింటికి రావడం తగ్గించేశాడు. పగలూ రాత్రీ ఋణ బాధే. మన రైతుల్లో నూటికి తొంభైమంది ఈ బాధతోనే క్షీణిస్తున్నారు. వడ్డీలు వీళ్ళ కొంపల్ని గుల్లచేస్తున్నాయి. రాత్రి రెండు ఝాములు దాటింది. గొడ్లకి గడ్డి వెయ్యడానికి కొట్టంలోకి వెళ్ళాడు. పశువులన్నీ వున్నాయి గానీ తద్దికి యీనిన గేదెపడ్డ కన బడలేదు. పాడిగొడ్డు. ఎక్కడకు పోయిందో అని చీకటిలో లాంతరు పుచ్చుకుని చుట్ట కాల్చుకుంటూ వూరుదగ్గిరే వున్న పొలా లలో వెదకడానికి బయలుదేరాడు. శీతా కాలం వచ్చేసింది. మంచు బాగా కురవడం మొదలైంది. జొన్న మొక్కలు పసరు పరి మళాన్ని గుబాళిస్తున్నాయి. ఇంకా చుక్క పొడవలేదు. రమారమీ రెండు గంటలవు తుంది. పొలం అంతా కలయజూశాడు. గేదె అవుపడలేదు.

దీపంలో చమురు అయిపోయి ఆరిపో యింది. కర్రతో నేలతట్టుతూ గట్టుమీద అడుగువేసుకుంటూ ఇంటికి వస్తున్న నర్స య్యకి దూరాన అలికిడి వినబడింది. నిలబడి శ్రద్ధగా విన్నాడు. చేరువలోనే ఎవరో నేల తవ్వుతున్నట్లు పసికట్టాడు. కొంతసే పయిన తర్వాత వొకమనిషి ఎదురయ్యాడు, చుట్ట కాల్చుకుంటూ అతనికి.

"ఎవరు? అక్కడ నుంచో." ఎదుట వున్న వ్యక్తికి నర్సయ్య ఆడిన యీ మాట లతో మీది ప్రాణాలు మీదికే యెగసి పోయాయి. "మంచుకి చుట్ట నెమ్ముకుంది. అగ్గి గాలుద్దుగాని" మళ్ళీ అన్నాడు నర్సయ్య. దీనితో యెదుటవాడు కొంచెం కుదుటబడ్డాడు. కప్పుకున్న దుప్పటి దారపు కొసలు త్రెంపి పెనవేసి యిచ్చాడు నర్సయ్య వాడిచేతికి. వాడు నిప్పు అంటించి యిచ్చాడు. చుట్ట కాల్చుకుంటూ ఆ గ్రుడ్డి వెలుతురులో నూతనవ్యక్తిని చూస్తూ మళ్ళీ ప్రశ్నించాడు నర్సయ్య "ఎవరు మీరు?" "మాది పేటండి. నిన్న రేత్రి నాగమల్లివచ్చి పడుకున్నాం. ప్రొద్దుటికి ఊరు చేరుకోవా లండి" అని మెల్లిగా సాగిపోయాడు. నర్సయ్య ముందుకు వస్తూవుండగా యింకా ఎవరో కొందరు హఠాత్తుగా తొలగిపో తున్నట్లు గుర్తించాడు.

నడుస్తున్న అతని కాళ్ళకి యేవో గుడ్డలు తగిలాయి. వాటినితీసి చుట్ట ముట్టించి ఆ వెలుగులో చుట్టూ కలయజూచాడు. చేనులో వొకగొయ్య కనబడింది. గోతిలో యేవో మడతలుగావున్న తెల్ల బట్టలు. వొక్కొక్క బట్టే విప్పి చూడసాగాడు ఆశ్చర్యంతో. నెమ్మదిగా మడతలు విడుపు తున్న అతని చేతులకి యేదో వస్తువు తగి లింది. వొళ్ళు ఝల్లుమంది. చుట్టచుట్టుకొని పడుకునివున్న జెఱ్ఱి గొడ్డులా మెదిలింది గుజ్జపు కాసులపేరు అతని వేళ్ళమధ్య! వణుకుతున్న దేహంతో కాసులపేరు చేత బట్టుకొని వొక్క వుదాయింపులో ఇల్లు చేరుకున్నాడు. గుండె బహు వేగంగా కొట్టుకొంటూంది. దారిలో మాట్లాడిన వ్యక్తి స్వరాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. అతడు పేరుపడ్డ గజదొంగ గంగినాయుడు. తన యిల్లంతా దోపిడీ చేయించి వుంటాడని కలవ్రొక్కకున్నాడు. ఇంట్లో అడుగు బెట్టగానే అతనికి మరీ యెక్కువయింది ఆశ్చర్యం. ఎక్కడ సరుకులు అక్కడే వున్నాయి చెక్కుచెదరకుండా. మరి ఇదేమిటి? తన కూతురు కాసులపేరు అక్కడ కెలా వచ్చింది? ఇదేదో ఇంద్రజాలంలా వుంది. కిక్కురుమనకుండా మంచంమీద వాలి కొట్టుకుంటున్న గుండెల్ని కుదుట పెట్టుకు పడుకున్నాడు.

వీధిలో పాక్కుతున్న గోలతో నే లేచాడు నర్సయ్య. వూరంతా కోడై కూసింది. వీరిశెట్టిగారింట్లో దొంగతనం జరిగిందని, ఆరువేల జవ్వేరీ అపహరింప బడింది. గజదొంగలు కావిడిపెట్టెను కన్నంలోంచి దాటించి పల్లపుచేలో దాన్ని బ్రద్దలుగొట్టి నగలెత్తుకుపోయారు. నర్సయ్యకు ఇందులో కొంత బోధపడింది. కాని అతనిలో మెదిలే అసలు చిక్కు విడిపో లేదు.

తలయార్ ద్వారా బకీదు రాసి పంపి శాడు మునసబు. పదకొండుగంటలకి లారీ మీద పోలీసులతో హాజరయ్యాడు సబ్ ఇన స్పెక్టరు అబ్రహాం. పగడ్బందీగా నేరానికి సంబంధించిన స్థలాలు తనిఖీచేశాడు. అడు గులజాడలు తీసుకున్నాడు. కేసు రికార్డు చేసుకుని వీరిశెట్టిని పెద్దమనుషులతో స్టేషనుకు రమ్మని పేటకు వెళ్ళిపోయాడు. తక్షణం గుంపులవాళ్లకు కబురుచేయించి అందర్నీ లాకప్‌లో వుంచాడు.

క్రొత్త ఇన్స్పెక్టరంటే అందరికీ హడలు. ఆయన లంచం పుచ్చుకోడని వినికిడి. మూడుగంటలదాకా మక్కెలూ, పక్కలూ విరగ్గొట్టగా నేరం వొప్పు కున్నాడు గంగినాయుడు. సాయంత్రం పెద్దకాపున్నూ మరిముగ్గురు పెద్దలున్నూ వీరిశెట్టిన్నీ హాజరయ్యారు స్టేషనుకి,

"బ్రతుకు తెరువు" నిర్మాతలు

తమ ఫిలిము అఖండ విజయముతో ఆంధ్రదేశమంతటా ప్రదర్శింపబడుచున్నదని తమ పోషకులకు తెలుప సంత సించుచున్నారు.

ఈ సంతోష సమయమునసే ప్రజానీకానికి సుఖప్రదమైన నూతన సంవత్సరము నాశించుచున్నారు.

మెస్సర్స్:

భాస్కర్ ప్రొడక్షన్సు,

మదరాసు-17.

ఫిర్యాదీ వాఙ్మూలాలుపూర్తి అయ్యాయి.

మర్నాడు కరణానికీ నర్సయ్యకీ సమ్మనులు వచ్చాయి పోలీసుస్టేషనునుంచి. గ్రామస్థులంతా సమ్మన్లమాట విని విస్తుపోయారు. ఇదీ పెద్దకాపు పన్నుగడే అనుకున్నారు. కరణం సబ్ ఇన్స్పెక్టరు ఇద్దరూ కొంతసేపు ముచ్చటించుకున్నారు. బి. ఏ. తరగతిఇద్దరున్నూ ఒకే కాలేజీలో చదువుకున్న మిత్రులు. మర్మం వుంచక కథ అంతా చెప్పాడు కరణం. తనవాఙ్మూలంగూడా యిచ్చేశాడు. అతని సమక్షంలోనే నర్సయ్యను పరీక్ష చేస్తున్నాడు ఇనస్పెక్టరు.

"మీకు శెట్టికి వైరం ఎన్నాళ్ళనుంచి?"

నర్సయ్య "మాకు వైరమే లేదే"

"మీ మీద శెట్టి దావా చెయ్యలేదూ?"

"అవును బాకీవుంటే చేశాడు. సొమ్ము చెల్లించేశాను"

"పెద్దకాపుగారితో మీ రెప్పుడైనా పోట్లాడారా?"

"లోగడవాళ్ళే నామీద ఛార్జి పెట్టారు. మేజస్ట్రీటు కేసు కొట్టేశారు. అప్పటినుండి ఆయనే నామీద పగబట్టాడు"

"దొంగతనం నాటిరాత్రి మీరు పొలాని కెళ్ళలేదూ?"

"వెళ్ళాను-"

"గంగినాయుడు మీకు పుగచుట్ట అంటించలేదూ"

"నిజమే"

"వాళ్ళుపెట్టె బ్రద్దలు గొడుతూండగా మీరు చూడలేదా?"

"లేదు-"

"అయితే ఈచోరీగురించి మీ కేమీ తెలీదన్నమాట"

"తెలీదు"

"కరణంగారూ! ఈయన్ని అరెస్టు చేయాల్సివుంది."

అని ముగించాడు ఇనస్పెక్టరు.

కరణం ముఖం యెర్రబారింది. నర్సయ్యకు ఇందులో పాలుందా అనిభ్రమించాడు. వెంటనే తమాయించుకుని "నెలరోజులు గడవు యిప్పించాలి. నాస్వంత జామీనుపైన ఇతనికిగాను పదెకరాలపల్లం భూమి మీకు సెక్యూరిటీ ఇస్తున్నాను." అన్నాడు. సెక్యూరిటీ పత్రంమీద సంతకం చేయించుకుని కరణం నర్సయ్యలను పంపేశారు.

దారిలో చాలాసేపు మౌనంగావున్నాడు కరణం. "నాకూ వాటావుందనే గామీ అనుమానం?" నర్సయ్య ప్రశ్నించాడు.

"కాదు ఇందులో ఏదో చిదంబర రహస్యం ఇమిడి వుండాలి"అన్నాడు కరణం—

కరణంతోబాటు నర్సయ్యగూడా వూళ్లోకి రావడం పెద్దకాపుకీ, శెట్టికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. తాము రెండు వందలు ఆశపెడితే కళ్ళురజేసిన ఇన్స్పెక్టరు కక్కుర్తి ఎలా పడ్డాడా? అనుకున్నారు. కరణమే యేదో యెత్తు యెత్తివుంటాడని నిశ్చయించుకున్నారు.

## 7

విజయదశమి వెళ్ళాక దీపావళి వెంచేసింది. ఈ ఏడు దీపావళికి కళాకాంతులు లేవు. కడుపులో ఆకలిమంటలతో గడిపారు గ్రామీణులు. 'దిబ్బీ! దిబ్బీ! దీపాలమాస' అంటూ గోగుకర్రలు కొట్టి గుగ్గిలం చల్లి కాళ్లు గడుక్కుని బెల్లం ముక్క నోట్లో వేసుకుని వూరుకున్నారు నాదారు రైతుబిడ్డలు. డబ్బున్న మహారాజులు టపాకాయలూ, మతాబులూ కాల్చుకున్నారు.

నర్సయ్య అల్లుడు ఈసారి మామగారిని ఖచ్చితంగా అడిగాడు కాసులపేరు. వొళ్లు మండుకొచ్చింది నర్సయ్యకి. పెట్టిలోంచి పేరు దీసి అల్లుడి వొళ్ళో గిరవాటేసి "దొంగల మనుకున్నావేమో! నువ్వూ వూళ్ళోళ్ళవాళ్ళకివలె. ఆడవాళ్ళని అడిగి దఫదఫాలుకొప్పడ్డావుట.! జాగ్రత్తగా పెట్టుకో ఎలాగైతే గడించావు బంగారం! మీ సైజ గుణాల్ని పోనిచ్చుకున్నారుగాదు" అని ఘుమఘుమలాడేడు. కాసులపేరు చూడ్డంతోనే అల్లుడు కేమీ ఆశ్చర్యం కలుగలేదుగానీ, గౌరికీ, వెంకయ్యమ్మకీ క్షణంసేపు నోటమాట పెకల్లేదు. ఇదేదో మహేంద్రజాలంలా వుంది. తుదకు వెంకయ్యమ్మకే వొక భ్రాంతి గలిగింది "భర్త కరణంతో చెప్పి ఏదో తనఖా వ్రాయించి వస్తువు తెప్పించివుంటాడు" గుండెలు పీచుపీచుమన్నాయి. ఏమన్నా తెలుసునేమో అని గౌరిని అడిగింది. తన కేమీ తెలీదని గౌరి విస్తుపోయింది.

నాగుల చవితికి తోటి పడుచులతోబాటు గౌరి పుట్టలో పాలు పోసుకురావడానికి బయలుదేరింది. కాసులపేరు మెళ్ళో పెట్టుకుని పట్టుచీరె కట్టుకున్న గౌరి సాక్షాత్తు గౌరిదేవిలా వుంది. పళ్ళెంలో కాల్చిన తేగముక్కలూ, బుర్రగుంజా, చలిమిడీ, చిమ్మిలీ, రెండు కోడిగుడ్లూ—పుట్టలో నాగన్నని మేల్కొల్పడానికి టపాకాయలూ పెట్టుకుని వెళ్ళింది. గరువులో పెద్దపుట్టలో కాలనాగేంద్రుడున్నాడని ప్రతీతి. పుట్టలోపాలు, తెచ్చిన ద్రవ్యాలూ పడేసి ప్రార్థించింది నాగన్నని: "పైరు పచ్చల్నీ, పైలనీ, పాలేరుల్నీ, పాపాయిల్నీ రాత్రనకా పగలనకా మసలే రైతు సోదరుల్నీ చల్లగా కాపాడమని."

మర్నాడు సాయంత్రం వెంకయ్యమ్మ క్రొత్తగా యీనిన గేదెపాలతో జున్ను వండి ఆప్యాయంగా కరణంగారింటి కిచ్చి రమ్మని గౌరితో పంపింది. జున్ను గిన్నె యిచ్చి తలుపుచాటున నుంచున్న గౌరిని ముసిముసి నవ్వులతో పలకరించాడు కరణం. "గౌరీ - మావాడింకా నాలుగురోజులుంటాడుటగా—పున్నమి వెళ్ళాక నిన్ను తీసుకెళ్ళుతాడా?" గౌరికి చటుక్కున కాసులపేరు ఉదంతం జ్ఞాపకమొచ్చింది. అలానుంచుని గడగడలాడుతూ ఆ సంగతి చెప్పింది. కరణం ఆశ్చర్యపడ్డాడు. "సిగ్గందుకే - ఇలా కూర్చో మాట్లాడే పనుంది" అని మేదరచదర చూపించాడు. తల వంచుకుని వున్న గౌరిని ప్రశ్నించాడు "కాసులపేరు మీ నాన్నావాళ్ళేనా? ఇంకెవరేనా చూశారా?"

"ఎవరూ చూడలేదండి. నిన్న మాత్రం పుట్టలో పాలోసుకొస్తూంటే, గుమ్మంలో నుంచున్న వీరిశెట్టి తప్ప."

మధ్యలోనే గౌరిని ఆపుతూ "ఆఁ - వీరిశెట్టి-కాసులపేరు చూశాడా?" అన్నాడు. ఆత్రుతతో ఆమాట రాలేదు అతనినోటివెంట.

"ఆయనదగ్గరికి అసలు వెళ్ళకపోదునండి. మేనకోడలు వరుస కాదూ. వొరే గౌరీ! కూంత చలిమిఁడీ,చిమ్మిలీ పెట్టిపోవే,అంటే, కామోసనుకుని పళ్ళెం పట్టుకుని గుమ్మం కాడ నిలుచుని శెట్టికి పసాదం పెడుతున్నానండి. కాని శెట్టి చూపంతా నామెళ్లో కాసులపేరొంకే వుంది. పరద్యాన్నంలో చలిమిఁడిముద్దజారిపోడం చూసుకోలేదు'అత్తోర పెట్టేరంటే' అని అడిగాడు. ఔనండి అన్నాను. నా మెళ్ళో కాసులపేరు ఎందుకో ఎగాదిగా తడవడం మొదలెట్టేడు. చేతులు వణికాయి. శెట్టి కేదో మతిపోయినట్లయింది. 'ప్రొద్దుపోతోంది పోవాల'ని యింటికి చేరుకున్నాను" అంటూ ఏదో పని వుందని సాకుతో వెళ్లిపోయింది గౌరి.

కరణానికి నర్సయ్యమీద అనుమానం బలపడింది. వొంటినిండా తేళ్ళూ జెర్రులూ ప్రాకుతున్నట్లుంది. అనవసరంగా అతన్ని

కుష్ఠు ★ బొల్లి
దగ్గిరా [illegible]మచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం: జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# ★ కరిణీకం ★

నమ్మ తాను రొంపిలోకి దిగిపోతున్నట్లుంది. డబ్బు పాపిష్టిది అనుకున్నాడు.

చీకటి పడుతుండగానే నర్సయ్యకి కబురొచ్చింది. రెండు అంగల్లో కరణం యింటి ముందు వాలాడు. గ్రుచ్చిగ్రుచ్చి అడిగేడు కరణం నర్సయ్యను. ముందు కొంత వేళాకోళం ఆడినా, చివరికి వొప్పుకోక తప్పింది గాదు నర్సయ్యకి. పూసగ్రుచ్చినట్లు వున్నదంతా విన్నవించాడు.

మరునాడు దయాన సవారీబండి కట్టుకుని పోలీసుస్టేషనుకి హాజరయ్యాడు కరణం నర్సయ్యతో—ఇన్‌స్పెక్టరును కోరి ఫిర్యాదీల వాఙ్మూలాలు చూశాడు. "కావిడి పెట్టెలో వుంచిన సామానుల వివరం జలతారు పంచెల చాపు. వెండిగంధపు గిన్నె — నూరురూపాయల నోట్లు ముప్పై — లోకుల వల్ల తాకట్టుపట్టిన బంగారపు వస్తువులు కొన్ని - కరణంగారి వొదినగారి కాసుల పేరు వొకటి—నర్సయ్యపైన నేను దావా చేశానని, కరణంగారి మద్దతుతో సదరు నర్సయ్య గంగినాయుడికీ గుంపులాళ్ళకీ ఉసికొల్పి చోరీ చేయించాడు" ఇదీ వీరిశెట్టి స్టేటుమెంటు. ఇంక మిగిలింది పెద్దకాపు యిచ్చినది "నర్సయ్యను నేను పాతికేళ్లకు పైగా ఎఱుగుదును. గ్రామంలో అతనివంటి తుంటరీ, నిర్లక్ష్యంగల మనిషి మరొకడు లేడు. లోగడ రెండుమూడు కొట్లాటల్లో పాల్గొన్నాడు. శెట్టిమీద కావేషి గలిగి అతడే యీ నేరం చేయించాడు. ఇతనికి అన్ని విషయాల్లోనూ కరణం మద్దతు వుందనడానికి ఎట్టి సందేహమూ లేదు."

కరణం ఇంకేమీ చూడదలచుకోలేదు. యథార్థమంతా ఇనస్పెక్టరుకు విన్నవించాడు. చేతులు జోడించి ఇన్‌స్పెక్టరుకి నమస్కరించి కాసులపేరు సమర్పించాడు నర్సయ్య.

## 8

నాగమల్లిలో ఆ బాలగోపాలమూ ఆవేళ రామకోవెలను చుట్టుముట్టారు. పదయ్యేసరికి ఇనస్పెక్టరూ, పోలీసులూ, ముద్దాయిలూ చేరుకున్నారు గ్రామానికి. పెద్దకాపునీ, వీరిశెట్టినీ, మునసబు కరణాల్నీ, నర్సయ్యనీ కబోలు చేయించి విచారణ ప్రారంభించాడు ఇన్‌స్పెక్టరు. స్టేషనులో యెలా యిచ్చారో అలాగే వాఙ్మూలాలు ఇచ్చారు వాళ్ళంతా. జాగ్రత్తగా స్టేటుమెంట్లు రికార్డుచేసుకుని వారిచే నిశాని సంతకాలు పెట్టించి తీర్పు చెప్పాడు సబ్ ఇన్‌స్పెక్టరు. "ముద్దాయి గంగినాయుడు చేసిన నేరానికి వాణ్ణీ, గుంపునీ మేజస్ట్రేటు వారికి వప్పగిస్తున్నాను. కరణమూ, నర్సయ్యా కేవలం నిర్దోషులు. వీరిశెట్టీ, పెద్దకాపూ కరణం నర్సయ్యలపట్ల తమకు వుండే పాతపగలు పురస్కరించుకొని యీ కేసు వారిపై బనాయించారు. కాబట్టి విచారణ అనంతరం యథాప్రకారం నర్సయ్య కాసులపేరు" అంటూంటే శెట్టి ఖంగారుతో "అయ్యా! అది కరణం గారి వదినె గారి దండీ" అన్నాడు.

"జౌనయ్యా - నేనుమాత్రం కాదంటున్నానా? నర్సయ్య కరణంగార్కి సోదరునివంటివాడేగా - నర్సయ్య భార్య ఆయనకు వదినెగాదూ?" అన్నాడు ఇనస్పెక్టరు. ప్రశ్నార్థకంగా కరణంవంక చూశాడు శెట్టి.

"ఏం అలా తెల్లమొగమేస్తావ్? నర్సయ్య ఎంత పెద్ద మనిషీ! అతని ఘరానా ఏపాటి! నాకు అన్నయ్యకన్న అతనే ఎక్కువ" అని కరణం ఢంకామీద దెబ్బకొట్టినట్లు చాటుతూంటే మారాజురా! నెయ్యన్నందిన్న బాబుకి చెయ్యెత్తిదణ్ణం పెట్టండిరా" అన్నారు. అలగాజనంతో సహా అందరూ. 11 ఈతప్పిదానికి పెద్దకాపునీ శ్రేష్ఠినీ గూడా మన్నిస్తున్నాను. ఇకనుంచి ఈ తగువేగాక వూళ్లో తగువులన్నీ మునసబు కరణాల పరంగా పరిష్కరించుకోండి" అని ముగించాడు ఇన్‌స్పెక్టరు. ఆ యింట్లోంచీ యీ యింట్లోంచీ కిటికీల్లో ముఖాలుపెట్టుకు చూస్తున్న అమ్మలక్కలు వీరిశెట్టినీ పెద్దకాపునీ చూసి ముసి ముసి నవ్వులతో ముఖాలు చాటేసుకున్నారు.

సాయంత్రం ఇన్‌స్పెక్టరుగారిని సాగనంపి ఇళ్ళకుమళ్ళారు కరణం నర్సయ్యలు. తుమ్మల్లో ప్రొద్దుక్రుంకుతూంది, జొన్నలకుచే కలుపు తీతలకెళ్లిన పల్లె పడుచులు పదాలు పాడుకుంటూ ఇంటికొస్తున్నారు. కరణానికి జొన్నచేను చూపుతూ "ఈ చేను చూడండి స్వాతి చల్లగా వుండి విశాఖ విసరకుండా వుంటే ఇలాంటిపది కరవులకి సరిపడే జొన్నపండుతుంది యీయేడు" అన్నాడు నర్సయ్య. కరణానికి యీ సాలుకి పౌష్యలక్ష్మి జొన్నపాలలనే విహరిస్తుందనిపించింది.

ఆరాత్రే రాజీ పెట్టేశాడు కరణం మునసబు ముఖంగా - నర్సయ్యబాకీకి గానూ అయిదేళ్ళు అతని రేవడి అస్వాధీనపుతనఖా వ్రాయించుకోవడానికి శెట్టి బేషరతుగా అంగీకరించాడు. కాసులపేరు నర్సయ్యకిచ్చేశారు. సంక్రాంతి లోగా దస్తావేజు వ్రాయించి నర్సయ్యస్వంత ఖర్చులమీదనే రిజిష్ట్రీ చేయించడానికి కరణంగారిదే పూచీ. ఎటొచ్చీ శెట్టికి గుండె గుభేలుమనిపించినది దస్తావేజులో యేడెకాల నాలుగు దమ్మిడీలవడ్డీ వక్కాణించుకున్నా అసలు వడ్డీయే పుచ్చుకోగూడదన్న మునసబుగారి తీర్పు కిమ్మనకుండా వొప్పుకోక తప్పింది కాదు.

"అక్కా తమ్ముళ్లెంత నాటక మాడారూ?" నవ్వుతూ తగవునుండి యింటికి వస్తున్న నర్సయ్య అన్నాడు కరణంతో. "నువ్వుమాత్రం ఏం తక్కువ తిన్నావే? మా మాయనాటకం సుఖాంతంచేశావుగా" అన్నాడు కరణం. చుక్కల్లో చంద్రుడు మంచు నసి రాలుస్తూ, వేళాకోళాలాడే బావమరదులిని చూసి పకపక నవ్వుతూ, శరత్కాలమేఘ కన్య కొనకొంగులో ముఖం కప్పకున్నాడు. ★


ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటి లేనిది నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు 28.0.

మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడు

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.



శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ 1-0-0

టామ్ సాయర్

వెల: 2-0-0

పోస్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల

మద్రాసు-1